


V5 న్యూస్ సోషల్ సర్వీస్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్న

## శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ చీమల సురేందర్




**శంకర్ పల్లి డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామ మాజీ వార్డు సభ్యుడు చీమల సురేందర్ మంగళవారం %V%5 సోషల్ సర్వీస్ ఆఫ్ ఎక్సలేన్స్ అవార్డు అందుకున్నారు. 2012 నుంచి సామజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్న సురేందర్ పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించి జీరో నుంచి హీరో స్థాయిలో జీవితంలో ఎదిగి చూపించారు. బిఎస్సి, బీఈడీ చదివిన సురేందర్ ఏ స్కూల్ లో ఐతే టీచర్ గా పనిచేశారో అతి తక్కువ కాలంలో అదే స్కూల్ ఓనర్ అయ్యారు. మొదటి కరోనా సమయంలో 33 మంది విద్యార్థులతో స్కూల్ మొదలు పెట్టి, నేడు 250 విద్యార్థుల వరకు విజయంగా ముందుకు సాగుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ లేని విధంగా అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తూ సరస్వతి పుత్రునిగా ఉచితంగా పేద విద్యార్థులకు ట్యూషన్ చెబుతూ చదువు చెబుతున్నారు. 2019 నుంచి 2024 వరకు గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులుగా మచ్చలేని రాజకీయ సేవా కార్యక్రమాలు చేశారు. వివిధ రకాలుగా సమాజంలో ప్రజలకు సేవాలు అందించే గొప్ప కార్యకమలు చేస్తూ పలువురి మన్ననలు పొందారు. సురేందర్ చేస్తున్న గొప్ప సేవా కార్యక్రమాలకు గాను %ఎ%5 న్యూస్ చానల్ సోషల్ సర్వీస్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. %ఎ%5 న్యూస్ చానల్ ఎండి కడకంచి వెంకటేశ్ చేతుల మీదుగా మహారాజ్ పెట్ గ్రామంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో %ఎ%5 న్యూస్ టీమ్ చేతుల మీదుగా సురేందర్ కు అవార్డు ప్రధానం చేశారు. నా పై పెట్టిన నమ్మకంతో ముందు ముందు చదువు విలువ తెలిసేలా చేస్తానని, పేద విద్యార్థులకు అవసరం అయిన సహకారం చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఇఓ అక్బర్, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, %ఎ%5 న్యూస్ జనరల్ మేనేజర్ ప్రజ్వల దేవి శెట్టి, %ఎ%5 న్యూస్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ చంద్ర శేఖర్, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ కరస్పాండెంట్ మాల సాయిరాజ్, నాయకులు భయానంద్, రవి పాల్గొన్నారు.

### శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో

## అమెరికా దేశస్థుడు ప్రత్యేక పూజలు




**శంకర్ పల్లి డిసెంబర్ 31 (ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండల పరిధి లోని చందిప్ప గ్రామ శివారు లో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మ సూత్ర మర కత శివా లయంలో మంగళ వారం అమెరికా దేశస్థుడు స్వామివారికి ప్రత్యేక పూజ లు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ప్రమోద్ ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమి టీ సభ్యులు ఆయనను స్వామి వారి శేషవస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందన్నారు.

## సబ్జెక్టు బేస్డ్ డిటెన్షన్ రద్దు చేయాలి

- జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం




**మొయినాబాద్ డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

కూకట్పల్లిలోని జెఎన్టిహెచ్ యూనివర్సిటీలో ఆర్ 22 రెగ్యులేషన్స్ విద్యార్థులు జేఎన్టీయూహెచ్ రిజిస్టర్ కలిసి ఆర్2 రెగ్యులేషన్స్ డీటెయిల్స్ అన్ని వెంటనే రద్దు చేయాలని జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు దేవరాల రాకేష్ మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి ఆర్ 18, ఆర్ 20 రెగ్యులేషన్ మాదిరిగానే వీళ్ళకి కూడా కొనసాగించాలని జెఎన్టి రిజిస్ట్రార్ కి చెప్పడం జరిగింది. లేనియెడల రాబోయే రోజుల్లో దీనిపైన జెఎన్టియు యూనివర్సిటీ వద్ద పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జెఎన్టియు రిజిస్ట్రార్ కి హెచ్చరిక జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి మణికంఠ, బబ్లు, హనుమంతు శివ చందు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జెండా ఎగురవేసిన జిల్లా కార్యదర్శి శంకర్
- దేశంలో విద్యార్థుల సమస్యల కోసం అలు పెరగని పోరటం
- విద్యార్థి సంఘంగా, విద్యార్థుల పోరాటాల వేగుచుక్కగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించింది





**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడ శంకర్ హాజరై మాట్లాడుతూ 1970లో కేరళలోని త్రివేంద్రంలో ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిందని అధ్యయనం, పోరాటం నినాదంతో ముందుకెళుతుందని అన్నారు. గత 55 సంవత్సరాల నుంచి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాల నిర్వహిస్తూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని అన్నారు ఎన్నికలు జరిగినా ఎస్ఎఫ్ఐ గెలవడం అందుకు నిదర్శనమని అన్నారు. విద్యార్థుల సమస్యలపై స్కాలర్షిప్స్ ఫీజు నెంబర్స్ మెంట్స్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్నటువంటి సమస్యలపై ఎస్ఎఫ్ఐ అనేక పోరాట నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్ కార్యదర్శి చందు మొయినాబాద్ మండలం అధ్యక్షుడు చరణ్ గౌడ్ కార్యదర్శి తేజ ఎస్ ఎఫ్ ఐ నాయకులు పి. నవీన్, పి. శివ, సందీప్, సాయి చరణ్, సిద్ధు, ప్రవీణ్,సంతోష్, సౌమ్య, శ్రావణి, మమత, అమూల్య, గాయత్రి, సంధ్య, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మేసీ.. సొమ్ము చేసుకున్నారు..!

- బాలున్ని కిడ్నాప్ చేసిన గ్యాంగ్
- రూ. 60వేలు పంచుకున్న నిందితులు
- కేసును చేధించిన కరన్ కోట్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ నగేష్
- నలుగురు రిమాండ్, ఇద్దరి పరార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

డబ్బు కోసం ఏడాది బాలున్ని ఎత్తుకెళ్లిన గ్యాంగ్ మగపిల్లలు లేని వ్యక్తికి అమ్మేసి.. సొమ్ము చేసుకున్నారు. నిందితులు విక్రయించిన బాలున్ని స్వాదీనం చేసుకుని తల్లిదండ్రులకు అప్పగించడంతో తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో కలకలం రేపిన బాలుడి కిడ్నాప్ కథను కరణ్ కోట్ పోలీసులు సుఖాంతం చేశారు. మంగళవారం తాండూరు రూరల్ సీఐ నగేష్ కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డితో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం చిత్తాపూర్ నుంచి వచ్చిన భాషా భార్య గోరీబీ, ముగ్గురు కుమారులు, అత్తతో కలిసి గౌతాపూర్లోని మల్లన్న దేవాలయం వద్ద ఉంటున్నాడు. ఈనెల 29న రాత్రి గుడి వద్ద నిద్రించగా మరుసటి రోజు ఉదయం వారి ఏడాది వయస్సు ఉన్న హుస్సేన్ అనే బాలున్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి పోయారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కరణ్ పోలీసులు ఎస్ఐ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో తాండూరు ఇందిరాగర్ చెదిన చరణ్, పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ఉండే శంకర్, పద్మమ్మ, హన్మంతు, లక్ష్మీ, సాయమ్మలను నిందితులుగా గుర్తించారు. దీంతో వారిని వి చారించగా భాషా వద్ద ఉన్న చెత్త ఏరుకునే క్రమంలో భాషా కుటుంబంతో పరిచయం ఏర్పడింది. వారి వద్ద ఉన్న బాబును అపహరించి అమ్ముకునేందుకు ప్లాన్ వేసినట్లు తేలింది. 29న మద్యరాత్రి పద్మమ్మ, చరణ్, సాయమ్మలు కాపాలాగా ఉండగా శంకర్. హన్మంతు. లక్ష్మీలు బాబును ఎత్తుకుని అక్కడి నుంచి పరారయ్యారు. ఎత్తుకెళ్లిన బాబును పట్టణంలోని కృష్ణ అనే వ్యక్తికి విక్రయించేందుకు మాట్లాడుకున్నారు. కృష్ణకు మొత్తం ఆరుగురు అమ్మాయిలే ఉండడంతో బాబును కొనుగోలు చేసేందుకు సిద్దమయ్యాడు. నిందితులు చెప్పిన విధంగా కోకట్ ఔటర్ రోడ్డు వద్ద నిందితుల నుంచి కృష్ణ రూ. 60 వేలకు బాబును కొ సుగోలు చేశాడు. వచ్చిన డబ్బులో ఆరుగురు నిందితులు రూ.10వేల చొప్పున సమానంగా పంచుకుని వెళ్లిపోయారు. మరుసటి రోజు బాలుడి కిడ్నాప్ కలకలం రేపడంతో కృష్ణ అనే వ్యక్తి బాలున్ని మర్పల్లి మండలం పాషాపూర్ కు తీసుకెళ్లాడు. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు కృష్ణ నుంచి బాలుడిని స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసు చేధనలో ఎస్ఐ విఠల్ రెడ్డి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.



సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులో కి తీసుకుని విచారించడంతో బాలుడి కళ సుఖాంతం అయ్యింది. ఇందులో నలుగురును రిమాండ్ చేయగా, హన్మంతు, లక్ష్మీలు పరారిలో ఉన్నట్లు రూరల్ సీఐ నగేష్ తెలిపారు. స్వాదీనం చేసుకున్న బాలున్ని రూరల్ సీఐ నగేష్ చేతుల మీదుగా తల్లిదండ్రులకు అప్పగించారు. అదేవిధంగా కేసు చేధనలో పనిచేసిన ఎస్ఐ విఠల్ రెడ్డిని అభినందించి.. కానిస్టేబుళ్లు ప్రతాప్, దస్తప్ప, మహేష్, రవి, నర్సింలు సిబ్బందికి రివార్డులు అందజేశారు.

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్

## అడ్వాన్స్ గ్రీటింగ్స్ సెలబ్రేషన్స్...

**భద్రాచలం డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

భద్రాచలం ఎం.వి.ఐ సంగం వెంకట పుల్లయ్య, బూర్గం పాడు ఎమ్మార్వో ముజాహిద్, పాకాల దుర్గాప్రసాద్, సారపాక ఈవో మహేష్, యువ నాయకుడు గూగు లోత్ కిషోర్ శివరాం నాయక్, ఇంగువ రమేష్, రత్నారెడ్డి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటి(రిజిష్టర్198/24 ) ఆధ్వర్యంలో అడ్వాన్సుడ్ న్యూ ఇయర్ గ్రీటింగ్స్ సెలబ్రేషన్స్ ఘనంగా జరిగింది. కేక్ కటింగ్ చేసి అందరికీ నూతన సంవత్సరం అడ్వాన్స్ గ్రీటింగ్స్ ను అతిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు పాత్ర ఎంతో కీలకమని అందరూ భద్రతపై దృష్టి సారించాలని సూచించారు. 2025 సంవత్సరంలో భద్రత నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతతో పాటు సమాజ బాధ్యత కూడా జర్నలిస్టులకు ఉందని, రానున్న కాలంలో కూడా ఎంతో బాధ్యతగా జర్నలిస్టులు పాత్ర పోషించాలని ఈ ప్రాంతంలో పనిచేసే జర్నలిస్టులు అందరూ తమ వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.కొత్త సంవత్సరంలో కూడా అందరూ బాగుండాలని, ఆయురారోగ్యాలతో 2025 సంవత్సరం అందరికీ శుభం కలగా



లని ఆశిస్తున్నట్లు తెలిపారు.అనంతరం పాకాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులు అంటే నాలుగో పిల్లర్, ఏది రాసిన అది సమాజానికి ఉపయోగపడేలాగా సమాజంలో మార్పు తేవటానికి జర్నలిస్టులు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులకు ఎంతో గౌరవం ఉందని వారి రాసే అంశాలు పట్టి అధికారులు చర్యలు తీసుకుంటారని, తెలియనటువంటి సమాచారాన్ని అందరికీ తెలియజేయటంలో కీలకపాత్ర పాత్రికేయులు దేనిని అన్నారు. కాబోయే కొత్త సంవత్సరం సందర్భంగా మంగళవారం అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అందులో వారిని ఆహ్వా నించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరూ కొత్త సంవత్సరంలో ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ నూతన సంవత్సర అడ్వాన్సుడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు స్నేహితులు మిత్రులు పాల్గొన్నారు.

## అధికంగా డబ్బులు వసూలు చేయడంతో ఆత్మహత్య చేసుకుందామనుకున్న ఐకెపి మహిళలు

**నర్సాపూర్ డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజవర్గం కొల్చారం మండల్ రాంపూర్ గ్రామం లో. ఐకెపి డ్వాక్రా గ్రూపులో రుణాలు తీసుకున్న మహిళలు. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించే విధానంలో ఏపియం. సిఎ పద్మ కలిసి మహిళల నుండి కట్టవలసినదని కంటే అధికంగా వసూలు చేస్తున్నారని. గులాబీ గ్రూపుకు సంబంధించిన సభ్యులు అడగగా. వారిని ఊరబైటికి తరిమి వేయడం జరిగినది. గ్రామ సంఘం లో లక్ష రూపాయలు లోన్ తీసుకుంటే 7 తేదీన 15 వందల రూపాయలు చెల్లించాలి. తేదీ దాటితే 1500ం20 కు అదనంగా 200 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారు. వసూలు చేసిన డబ్బులు ఏం చేస్తున్నారని అడగగా ఇబ్బందులు పేడుతున్నారు. బాధలు భరించలేక ఫైజాన్ తాగి చనిపోవాలని ఉంది అని అన్నారు గులాబీ గ్రూప్ సభ్యులు రాంపూర్ బస్టాండ్ వద్ద కూర్చొని ఏడుస్తూ ఉండడంతో విలేకరులు ప్రశ్నించడంతో వారి గోడును వివరించారు.

# గైరాన్ భూమి గాయబ్..

## -15 మంది పేరిట ధరణిలో పట్టా

### - ఎక్కడ ప్రభుత్వ భూమి.. కనిపిస్తే చాలు..
### - అక్కడ అక్రమార్కులు గద్దల్లా



**అచ్చంపేట డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

ఎక్కడ ప్రభుత్వ భూమి.. కనిపిస్తే చాలు.. అక్కడ అక్రమార్కులు గద్దల్లా వాలిపోతున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూముల రికార్డులను తారుమారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనే అచ్చంపేటలో చోటు చేసుకుంది. గైరాన్ భూమిని పట్టా భూమిగా మార్చుకుని కొంతమంది సొమ్ము చేసుకునే యత్నాలు మొదలుపెట్టారు.

**అచ్చంపేట పరిధిలోని సర్వే నెంబర్ 293..**

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు 293 సర్వే నెంబర్లు 4.32 ఎకరాల గైరాన్ పొలం ఉంది. 1955 నుంచి 2012-13 లో వరకు భూమి ప్రభుత్వ గైరాన్ భూమిగా రికార్డుల్లో ఉందని సమాచారం. దాదాపుగా రూ.15 కోట్లకు పైగా విలువ చేసే ఈ భూమిని 15మంది అక్రమార్కులు పట్టా భూమిగా రికార్డులు మార్చి సొమ్ము చేసుకునే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ గైరాన్ భూమిని .. పట్టా ఎవరు చేసుకున్నారు.. ఎంతమంది చేతులు మారాయి.. ఆ తతంగం వెనుక ఉన్న అధికారులు ఎవరు..!? అక్రమార్కులకు అండగా నిలుస్తున్నది ఎవరు అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గుడిసెలు వేసుకుంటే తొలగించారు.చదును చేస్తుంటే మిన్న కున్నారు.ఈ ప్రభుత్వ భూమిలో గతంలో కొంతమంది పేదలు గుడిసెలు వేసుకుంటే అప్పటి అధికారులు బలవంతంగా ఖాళీ చేయించినట్లు సమాచారం. పట్టణంలో ఉన్న ఈ పొలంలో ప్రభుత్వ కార్యాలయాలు.. లేదా పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని గతంలో ప్రయత్నాలు జరిగాయి. నిన్నటి వరకు ఆ స్థలాన్ని డంపింగ్ యార్డ్ కోసం ఉపయోగించారు. ఉన్న స్థలం అన్యాక్రాంతం అవుతుండడంతో నియోజకవర్గ వ్యాప్తంగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి.

**అధికారులకు ఫిర్యాదు..**

అన్యాక్రాంతం అవుతున్న విలువైన 4.32 ఎకరాల స్థలాన్ని కాపాడాలని 2013 జూన్ మూడున, ఈనెల 18న గిరిజన సంఘం నాయకులు మంగ్యా నాయక్ తదితరులు అధికారులకు ఫిర్యాదులు చేశారు. విలువైన ఈ ప్రభుత్వ భూమిని కాజేసేందుకు సాగుతున్న కుట్రలను ఆధారాలతో సహా గిరిజన నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఈ భూమిని కాపాడకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మంగ్యా నాయక్ మీడియాకు తెలిపారు.

**4.32 ఎకరాలు ప్రభుత్వానిదే: ఆర్డీవో**

సర్వే నెంబర్ 293 లో ఉన్న 4.32 ఎకరాల పొలం ముమ్మాటికి ప్రభుత్వానిదే అని ఆర్డీఓ మాధవి మీడియాకు తెలిపారు. 1955 నాటి రెవెన్యూ ఆర్ఓఆర్, పహాని ప్రకారం ఈ భూమి ప్రభుత్వ భూమిగా రికార్డులలో ఉంది అని ఆమె తెలిపారు. ఈ భూమిని అమ్ముకోవడం చట్ట విరుద్ధం అని పేర్కొన్నారు. ఇప్పుడు పనులను ఆపి సమగ్రంగా విచారణ జరుపుతామని తెలిపారు.

# రాష్ట్రంలో మరో 200 కొత్త గ్రామ పంచాయతీలు..

### - ఎన్నికలకు ముందే!?





**హైదరాబాద్ డిసెంబర్ 31 (ప్రజాక్షేత్రం):**

పంచాయతీ ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలో మరో 200 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త జీపీల కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల నుంచి పంచాయతీరాజ్? శాఖకు వినతులు వచ్చినట్లు సమాచారం.

**పాత జీపీలతో కలిపి ఎన్నికలు..**

ఈ మేరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు జిల్లాల్లో అధికంగా కొత్త జీపీలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొత్త జీపీల ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పంచాయతీరాజ్? శాఖకు వినతులు పంపించగా.. వీటిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త గ్రామ పంచాయితీలకు ఏర్పాటుకు ఓకే చెప్పనున్న రాష్ట్ర ప్రభుత్వం.. ప్రత్యేక ఆర్డినెన్స్? ద్వారా ఉత్తర్వులు జారీ చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పాతవాటితో పాటే కొత్త జీపీలకు కూడా ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇదిలా ఉంటే.. రైతు భరోసాకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకోనుంది. రైతులకు అందించే పెట్టుబడి సాయంలో టెక్నాలజీని ఉపయోగించి పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ముందుగా రైతుల నుంచి దరఖాస్తులు సేకరించడంతోపాటు ప్రత్యేక వెబ్‌సైట్?లేదా యాప్‌ను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్?సబ్‌కమిటీ సమావేశమవగా మంత్రులు తుమ్మల నాగేశ్వర్?రావు, పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి, శ్రీధర్?బాబు కీలక సూచనలు చేశారు. ఇక సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనుండగా సీఎం రేవంత్?రెడ్డి సూచించిన విధివిధానాలను కార్యరూపం దాల్చేందుకు కేబినెట్?సబ్‌కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

### - రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం**

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచు తుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## అవినీతి అధికారుల ఆస్తులు దాదాపు ఏ100 కోట్లు అటాచ్...




**సిటీక్రైం డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

డబ్బు కోసం సామాన్యుడిని ఇబ్బందికి గురి చేసిన అవినీతి ప్రభుత్వ ఉద్యోగుల పై ఏసీబీ ఈ ఏడాది పంజా విసిరింది. ఈ సంవత్సరంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు 152 కేసుల ను నమోదు చేసి 223 మందిని అరెస్టు చేసింది. ఇందులో 129 కేసులలో 200 మంది అవినీతి ఆఫీసర్స్ తో పాటు వారికి సహకరించిన ప్రైవేట్ వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. 11 ఆదాయానికి మించిన కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తుంది. 12 క్రిమినల్ చర్యలకు అస్యారం ఇచ్చిన కేసులను నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు మంగళవారం తమ వార్షిక నివేదికను విడుదల చేసింది. 105 మంది అవినీతి అధికారులను విచారించేందుకు ప్రభుత్వం నుంచి ఏసీబీ అనుమతిని పొందింది. ఈ ఏడాదిలో 16 మంది ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిని కోర్టు ముందు రుజువు చేసి వారిని ముద్దాయిలుగా జైలుకు పంపింది. అవినీతితో ఆదాయానికి మించి అక్రమాస్తులను కూడబెట్టిన రూ.97.42 కోట్ల ను ఏసీబీ అటాచ్ చేసిందని వివరించింది. ఏసీబీ కేసులలో అవినీతి అధికారుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన మెలుకువలతో పాటు వారికి శిక్ష పడేలా చేసేందుకు ఉపయోగపడే ప్రత్యేక ట్రైనింగ్ ప్రోగ్రాంలను నిర్వహించారు. బాధితులు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 కు సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు కోరుతున్నారు.

## సిఐ దురుసు ప్రవర్తనపై న్యాయవాదుల నిరసన

**అనంతపురం,ప్రజాక్షేత్రం**

అనంతపురం జిల్లా బార్‌అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది బివి శేషాద్రి పట్ల దురుసుగా ప్రవర్తించి అతని చావుకు కారణమైన అనంత పురం త్రీటౌన్ సీఐ పై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని గిద్దలూరు బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయ వాదులు కోర్టు విధులను బహిష్కరించి మంగళ వారం తమ నిరసనలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐ పై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమం లో గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## పీఏసీఎస్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి



**శంకర్ పల్లి డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2025 నూతన క్యాలెండర్ ను సొసైటీ ఛైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సంజీవరెడ్డి, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాదిలో అద్భుత విజయాలు సాధించా

### - ఎమ్మెల్యే మందుల సామెల్



**తుంగతుర్తి డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

2024లో నియోజకవర్గ అభివృద్ధి పరంగా అన్ని అద్భుతమైన విజయాలు సాధించానని, ఒక్క మాటలో చెప్పాలంటే ఇవన్నీ ఒక చారిత్రాత్మకమైనవని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు. కొత్త ఏడాదిలో (2025) నియోజకవర్గ అభివృద్ధికి ఇంకెంతో చేయాల్సి ఉందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం పురస్కరించుకొని ఆయన మంగళవారం సాయంత్రం "ప్రజాక్షేత్రం"తో మాట్లాడారు. గత ఏడాదిలో రూ.30 కోట్ల వ్యయంతో,ధర్మారం,వర్ధమానుకోట, లక్ష్మీదేవి కాలువ, సుదర్శపురం, చిన్నపడిశాల, జానకిపురం ప్రాంతాలలో చెక్ డ్యాములు నిర్మించడం చరిత్రకే రికార్డుగా నిలిచిందని అన్నారు. అంతేకాకుండా తిరుమలగిరిలో జూనియర్ కళాశాల,మోత్కూరులో విద్యార్థులకు హాస్టల్, ఆసిఫ్ నగర్ కాలువ భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇప్పించడం,ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు వంటివి ఇంకెన్నో ప్రధానంగా నిలిచాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరాచక పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని, ఇందులో భాగంగానే సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని వివరించారు. కొత్త ఏడాదిలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలన్ని అందరికీ అందాలని, ప్రజలంతా ఐకమత్యంతో కలిసి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి 12వేలు ఆర్థిక సహాయం అందించిన ముష్టి పెల్లి పాఠశాల ఉపాధ్యాయులు



**నాంపల్లి డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టి పెల్లిలో చదువుచున్న పదవ తరగతి విద్యార్థి నల్లగంటి అశోక్ తండ్రి నల్లగంటి వెంకులు చనిపోవడంతో స్పందించిన హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు అందరూ కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పదో తరగతి చదివే అశోక్ తల్లి చిన్నప్పుడే చనిపోవడం నేడు తండ్రి కూడా చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు గమనించి, తక్షణం 12000 రూపాయలు మృతుని కుటుంబానికి అందజేయడంతో గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ శ్రీధర్‌రెడ్డి రెండు పాఠశాలల ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## న్యూ ఇయర్‌లో నూతన పెన్షన్ అందజేత

### - ఆలయ చైర్మన్ టిడిపి నాయకుడు యు శ్రీనివాసులు



**ఓర్వకల్ డిసెంబర్ 31(ప్రజాక్షేత్రం):**

ఓర్వకల్లు మండలంలోని ఎన్ కొంతలపాడు గ్రామంలో సచివాలయం నందు బి లక్ష్మీదేవి వైఫ్ ఆఫ్. బి ఎల్ల స్వామి లేట్. అను మహిళకు ఎన్ కొంతలపాడు గ్రామ శ్రీ అంబా సహిత యాగంటి స్వామి ఆలయ చైర్మన్ మరియు టిడిపి నాయకుడు ఉప్పలపాటి శ్రీనివాసులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది నూతన పింఛన్ అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ లో భాగంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

